PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 01-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 90 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## ప్రగల్భాలు పలికి పిల్లల వెనక దాక్కున్నారా?:

### పాక్ నోరు మూయించిన భారత్



పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. అసలేం జరిగిందంటే..

యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్–పాక్ అధికారుల మధ్య చర్చ జరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ఫైసల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు.

పేజి 2లో

## శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులు..

### స్పందించిన మంత్రి లోకేశ్



అమరావతి: దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు.తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు.

పేజి 2లో

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు




స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు.

2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

- వరదలకు ఇప్పటికే 123మంది మృతి
- మరికొందరి ఆచూకీ గల్లంతు
- దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన



దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని

పేజి 2లో

## రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

### పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం




సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11,502 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## కె.శ్రీనివాస్.. కోరుకొండ నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి!



2లో

## తిరుమల కల్తీనెయ్యి కేసు

### మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు



2లో

## వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు:

### కేంద్ర మంత్రి పెమ్మసాని



- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది.
- మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు.
- 400 కేవీ విద్యుత్ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయని కేంద్ర మంత్రి తెలిపారు.
- 38 వేల మందికి హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని

తుళ్లూరు: రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు.

## 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

### ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్



దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

పేజి 2లో



# సంపాదకీయం

## గవర్నర్ల వ్యవస్థపై గందరగోళం..!



'ప్రతి రాష్ట్రానికీ గవర్నర్‌తో కూడిన శాసన వ్యవస్థ ఉండవలెను..' అని రాజ్యాంగ అధికరణ 168 ప్రారంభమవుతుంది. ఆ శాసన వ్యవస్థలో శాసనసభ, శాసన మండలి ఉండవచ్చు లేదా ఒకే శాసనసభ ఉండవచ్చు. అసలు రాష్ట్ర శాసన వ్యవస్థలో గవర్నర్ ఉనికి అనవసరమనేది నా సునిశ్చిత అభిప్రాయం. ప్రజలు ఎన్నుకోని రాజ్యాంగ అధికారి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన శాసనసభలో ఎందుకు భాగంగా ఉండాలి? శాసనసభ లేదా ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించడం తదితర లాంఛనప్రాయమైన విధులను రాష్ట్ర శాసనవ్యవస్థలో భాగంగా కాకుండానే నిర్వహించవచ్చు. శాసన వ్యవస్థ సంబంధిత తన విధులను ఇంగ్లాండ్ రాజు ఇలానే నిర్వర్తిస్తారు కదా.

శాసన వ్యవస్థలో గవర్నర్ నిర్వర్తించే నిజమైన పాత్ర బిల్లులకు అనుమతి మంజూరు చేయడమే. ఒక బిల్లు చట్టంగా రూపొందే ప్రక్రియను పూర్తి చేయడంలో గవర్నర్ ఆమోదం పొందడమనేది చాలా ముఖ్యమైన విషయం. శాసన వ్యవస్థ రాజ్యాంగ పరిమితులను అతిక్రమించకుండా ఉండేందుకు బిల్లులకు అనుమతి నివ్వడం లేదా తిరస్కరించే అధికారాలను ఒక వ్యక్తికి అప్పగించడమనేది తప్పనిసరి.

అధికరణ 216 ఇలా పేర్కొన్నది: 'శాసనసభ, శాసన మండలి ఉన్నచో ఉభయసభలచే ఆమోదింపబడిన బిల్లును గవర్నర్ సమ్మతి కొరకు పంపవలెను. గవర్నర్ సమ్మతించినచో తన సమ్మతిని, సమ్మతించక నిలుపు చేసినచో నిలుపుదలనూ, ఒకవేళ రాష్ట్రపతి సమ్మతికి నివేదించుచున్న యెడల ఆ విషయాన్ని గవర్నర్ ప్రకటించవలెను. సమ్మతిని నిలుపుచేసినచో ఆ బిల్లును శాసనసభకు పునర్విచారణ చేయమని కోరుతూ ఒక సందేశమును పంపవలెను'. ఈ అధికరణ ఇంకా ఇలా పేర్కొంది: 'గవర్నర్ సందేశానుసారం రాష్ట్ర శాసనసభ మరొకసారి చర్చను జరిపి గవర్నర్ సూచించిన మార్పులను అంగీకరిస్తే బిల్లులో వాటిని చేర్చి, గవర్నర్ సందేశాన్ని తిరస్కరించిన యెడల ఆ బిల్లును యథాతథంగా రాష్ట్ర శాసనసభ గవర్నర్‌కు తిరిగి బిల్లును పంపిన దానికి గవర్నర్ విధిగా సమ్మతిని ఇవ్వవలెను'. ఇది శాసన వ్యవస్థపై ఆరోగ్యకరమైన నియంత్రణ. అంతేగాని శాసననిర్మాణ ప్రక్రియలో ఉపద్రవాన్ని సృష్టించడానికి లైసెన్స్ ఎంతమాత్రం కాదు.

అయితే గవర్నర్లు చేస్తున్నదేమిటి? ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు అధికరణ 200 కింద తమకు లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. శాసనసభ తన ఆమోదానికి పంపిన బిల్లులను తమ ఇష్టానుసారం నిలిపివేసేందుకు లైసెన్స్‌గా పరిగణిస్తున్నారు. ఈ భావనతోనే వారు పాకెట్ వీటోను ప్రయోగిస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే జవాబుదారీతనం లేకుండా శాసనప్రక్రియను అడ్డుకుంటున్నారు. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. బిల్లులను ఆమోదించడం లేదు. అలా అని తిరస్కరించడం లేదు. శాసనసభ పునఃపరిశీలనకూ పంపడం లేదు. రాష్ట్రపతి పరిశీలనకు సత్వరమే నివేదించడం లేదు. పాకెట్ వీటో అనేది ఒక నికార్సయిన దురుద్దేశం. శాసనసభ ఆమోదించిన బిల్లు రూపేణా వ్యక్తమైన ప్రజా సంకల్పాన్ని అడ్డుకోవడమే పాకెట్ వీటో లక్ష్యంగా ఉన్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాకెట్ వీటోకు భారత రాజ్యాంగంలో అనుమతి లేదు.

ఒక బిల్లును గవర్నర్‌కు నివేదించినప్పుడు ఆయన దానిని ఆమోదించాలి లేదా తిరస్కరించాలి లేదా సాధ్యమైనంత త్వరగా శాసనసభ పునఃపరిశీలనకు పంపాలి లేదా రాష్ట్రపతి పరిశీలనకు నివేదించాలని సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. 'పాకెట్ వీటో' రాజ్యాంగ విరుద్ధమని ఆ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నిర్ణయాలను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆమోదించింది. అయితే కొన్ని అంశాలపై ఈ రెండు ధర్మాసనాలూ విభేదించాయి. అయితే సామాన్య పౌరులు ఆందోళన చెందవలసినవి కావు. వాటిపై చర్చను న్యాయశాస్త్ర పండితులకు వదిలేద్దాం.

శాసనసభ తనకు నివేదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్లకు నిర్దేశించిన కాలపరిమితి విషయమై సుప్రీంకోర్టు ధర్మాసనాల భిన్న దృక్కోణాలు సామాన్య పౌరులను కలవరపెడుతున్నాయి. ఇద్దరు సభ్యుల ధర్మాసనం కఠినమైన కాలపరిమితిని నిర్దేశించింది. ఆ గడువు తప్పనిసరి అని సూచించింది. విస్తృత ధర్మాసనం అందుకు అభ్యంతరం చెప్పింది. ఆ నిర్ణయాన్ని త్రోసిపుచ్చింది. 'రాజ్యాంగ అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో సర్దుకుపోయే స్వభావాన్ని ప్రదర్శించాలని' సూచించింది. ఎటువంటి కాలపరిమితిని నిర్దేశించలేదు. ఇది రాజ్యాంగ చట్రంలో పొందుపరిచిన స్వాభావిక సరళత, విచక్షణను సూచిస్తుంది. సమాఖ్య ప్రజాస్వామ్య వ్యవస్థలో మారుతున్న విభిన్న సందర్భాలు, పరిస్థితులకు అనుగుణంగా శాసన నిర్మాణంలో సమతుల్యతను సాధించవలసిన అవసరమున్నదని ఐదుగురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసింది. శాసన నిర్మాణంలో పాటించవలసిన ఈ సూత్రాలు సైద్ధాంతికంగా, రాజ్యాంగబద్ధంగా విమర్శాతీతమైనవి. అయితే డాక్టర్ అంబేడ్కర్ హెచ్చరికను కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తప్పక తీసుకోవాలి. భారత రాజ్యాంగ సభ ముగింపు సమావేశం (25 నవంబర్ 1949)లో అంబేడ్కర్ ప్రసంగిస్తూ భారత ప్రజాస్వామ్య గమనం విషయమై కొన్ని సూచనాత్మక హెచ్చరికలు చేశారు: 'మన రాజ్యాంగ చట్టంలోని సుగుణాల గురించి నేను ప్రస్తావించను. ఎందుకంటే, రాజ్యాంగం ఎంత చక్కటిదయినప్పటికీ, దాన్ని పనిచేయించే పెద్దమనుషులు సరైనవారు కాకపోతే అది చెడ్డదే అవుతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినప్పటికీ దాన్ని పనిచేయించే పెద్ద మనుషులు మంచివారయితే, అది మంచిదే అవుతుంది. రాజ్యాంగ చట్ట స్వభావం మీదనే రాజ్యాంగం పని చేయడం ఆధారపడి లేదు. శాసనసభ, కార్యనిర్వాహక మండలి, న్యాయవ్యవస్థ లాంటి రాజ్యవ్యవస్థ విభాగాలను మాత్రమే రాజ్యాంగం అందించగలదు. ఆ రాజ్యవ్యవస్థ విభాగాలు పనిచేయటం ప్రజలు, వారి ఆకాంక్షలు, రాజకీయాల నిర్వహణా పరికరాలుగా వారు ఏర్పరచుకున్న రాజకీయ పక్షాలపై ఆధారపడి ఉంటుంది. భారత ప్రజలు, వారి పార్టీలు ఎలా ప్రవర్తిస్తాయో ఎవరు చెప్పగలరు? తమ ప్రయోజనాల సాధనకు వారు రాజ్యాంగ పద్ధతులు అనుసరిస్తారో, లేక వాటిని సాధించటానికి విప్లవ పద్ధతులను ఎంచుకుంటారో ఎవరికి తెలుసు?'

ఇప్పుడు గవర్నర్ పదవులలో ఉన్న 'పెద్ద మనుషులు' అందరూ సరైనవారు కాదని నిశ్చితంగా చెప్పవచ్చు. మరి వారు ఎలాంటివారు అన్న విషయమై ఒక నిర్ణయానికి రావడాన్ని పాఠకులకే వదిలివేస్తున్నాను. వారు ఏమి చేస్తున్నారు, ఏమి చేయడం లేదనేది భారత ప్రజలకు బాగా తెలుసు. ఒక శాసనసభ ఆమోదించిన బిల్లు చట్టం కాకుండా నెలల తరబడి నిలిపివేస్తున్న గవర్నర్లు చాలా మంది ఉన్నారు. ఫలితంగా రాజ్యాంగం పనిచేయడం లేదు. అది శిథిలమవుతోంది. ప్రజల సంకల్పం నెరవేరడం లేదు.

రాజ్యాంగ సమతౌల్యతను శాసన వ్యవస్థకు వ్యతిరేకంగా వినియోగించిన గవర్నర్ల ఉదంతాలు (ముఖ్యంగా ప్రతిపక్షాల పాలనలో ఉన్న జార?ండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్) సర్వోన్నత న్యాయస్థానం ఎదుట ఉన్నాయి. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆ సమతౌల్యతను సాధికారంగా, విశ్వసనీయంగా పునరుద్ధరించగలదని ఆశించడం జరిగింది. ఆ ధర్మాసనం తన విచారణలో ఉన్న సంబంధిత కేసుల పూర్వాపరాలను ప్రశస్తంగా విశ్లేషించింది. అయితే దాని తీర్పు సైద్ధాంతిక భావనలపై ఆధారపడి వాస్తవ పరిణామాలతో సంబంధంలేని ఫలితాలకు దారితీసేలా ఉన్నది. సుప్రీంకోర్టు ముందున్న వాస్తవాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

చట్టాలు యథార్థాలకు ప్రతిస్పందించాలి. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యానికి భంగం కలుగవచ్చని భావించినప్పుడు హైకోర్టు న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారాలు తనకే ఉండేలా రాజ్యాంగ అధికరణ 217కు సుప్రీంకోర్టు భాష్యం చెప్పింది. శాసనసభ ఆమోదించిన బిల్లులను సమ్మతించడం లేదా సమ్మతించకపోవడం లేదా నిలిపివేయడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపడంపై గవర్నర్ల అధికారాలకు సంబంధించిన అధికరణ 200 పాలనా వ్యవహారాలలో తీవ్ర సమస్యలకు దారితీస్తోంది. చట్టాల నిర్మాణంలో శాసనవ్యవస్థ సామర్థ్యమే ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన విశిష్టత. అయితే చట్టసభలు రూపొందించిన చట్టాలను నిర్హేతుకంగా, ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న పరిస్థితులలో న్యాయ వివేకం సహాయాన్ని మాత్రమే కోరడం నిరర్థకమే అవుతుంది.

# శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

మొదటి పేజీ తరువాయి

శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ

శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# ప్రగల్భాలు పలికి పిల్లల వెనక దాక్కున్నారా?:

మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదు' అని ఎక్స్‌లో రాసుకొచ్చింది.

**దేశ ప్రగతికి గీతాసారం మూలం**

పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ (%ఖుఅ ణవవజూఖుఎ%) తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణే కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందాన్ని ఏర్పాటుచేసుకొని చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది.

# కె.శ్రీనివాస్.. కోరుకొండ నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి!

మొదటి పేజీ తరువాయి

వైస్ అడ్మిరల్ కుదరవల్లి శ్రీనివాస్ ఇటీవలే విశాఖపట్నం నేవల్ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. నౌకాదళంలో అత్యంత కీలక స్థానంలో ఉన్న ఆయన కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థి. సాంకేతిక నైపుణ్యాలతోపాటు అంకితభావం, నాయకత్వ లక్షణాలు ఆయన్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. నౌకాదళంలో అనేక కీలక హోదాల్లో సేవలందిస్తోన్న ఆయన తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.

**సైనిక్ స్కూల్‌లో మొదలై..**

కృష్ణా జిల్లాలోని నిమ్మకూరులో 1968లో శ్రీనివాస్ జన్మించారు. చిన్నతనంలో అతడి ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు పూర్ణానంద దాస్, తల్లి రత్నకుమారి.. 1979లో కోరుకొండ సైనిక్ పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించారు. ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడే ఉత్తరకాశీలోని నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ (%చీ×వీ%)లో బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తిచేశారు. 1985లో స్కూల్ కెప్టెన్ అయిన శ్రీనివాస్.. ఆ మరుసటి ఏడాది ప్రతిష్ఠాత్మక నేషనల్ డిఫెన్స్ అకాడెమీ ఖడ్క్వాస్లాలో క్యాడెట్‌గా చేరారు. లోనావాలాలోని ఐఎన్‌ఎస్ శివాజీలో ఉన్న నౌకాదళ కాలేజీ నుంచి మెరైన్ ఇంజినీరింగ్‌లో బీ.టెక్ పూర్తిచేశారు.

**సుదీర్ఘ అనుభవం..**

ఐఎన్‌ఎస్ విరాట్‌తోపాటు ఆఫ్‌షోర్‌లో అనేక సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో శ్రీనివాస్ సేవలందించారు. వైమానిక వాహక నౌక, ప్రొపల్షన్ సిస్టమ్‌లలో ఆయనకు విశేష అనుభవం ఉంది. ఈ క్రమంలోనే ప్రతిష్ఠాత్మక విక్రమాదిత్య ప్రాజెక్టు కోసం ఆయన్ను రష్యాకు పంపించారు. అంతేకాదు తాను ఇంజినీరింగ్ చదివిన ఏఎన్‌ఎస్ శివాజీ కమాండ్ బాధ్యతలు స్వీకరించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ పనితీరు, నౌకాదళంలో ఆయన సేవలకు గుర్తింపుగా 2022లో రియర్ అడ్మిరల్ ర్యాంక్ పొందారు.

**రెండో వ్యక్తిగా..**

విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా 2024లో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్.. ఇటీవలే వైస్ అడ్మిరల్‌గా పదోన్నతి పొందారు. 63 ఏళ్ల కోరుకొండ సైనిక్ స్కూల్ చరిత్రలో ఈ పాఠశాల నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి చేరుకున్న మొదటి వ్యక్తి ఎంఎస్ పవార్ కాగా.. రెండో వ్యక్తిగా కె. శ్రీనివాస్ నిలిచారు. ఈ పాఠశాల నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది త్రివిధ దళాల్లో కీలక హోదాలకు చేరుకున్నారు.

# రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

"క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించా.

అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

మొదటి పేజీ తరువాయి

అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదీస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

**మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు**

మొదటి పేజీ తరువాయి

తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019–2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు:

మొదటి పేజీ తరువాయి

జరీబు–మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 38 వేల మందికి ఇంతకుముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని మంత్రి పెమ్మసాని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెలలోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. " ప్లాట్లకు సంబంధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేకరణ దిశగా ముందుకెళ్తున్నాం. కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు.

ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించాం. వెంకటపాలెంలో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. పూలింగ్ కంటే ముందే తీసుకున్న భూమిని ఇప్పుడు పూలింగ్‌లో కలపాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంఠాలు పొందిన వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారు. లంక భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాంశ" అని పెమ్మసాని తెలిపారు.

రాజధానిలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సమస్యలు తమ దృష్టికి రాగానే అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. గ్రామకంఠాల్లో అన్యాయం జరిగినట్లు కొందరు చెబుతున్నారని.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసినట్లు చెప్పిన ఆయన.. తాను కూడా అందులో సభ్యుడిగా ఉన్నట్లు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్‌డీఏ తరఫున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు

# ఎనర్జి ఉంటేనే పెట్టుబడులు



మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020– 2021 నుంచి 5.44 గ్రోత్, 2024– 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో

2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టీ ఎఫ్)

**– ప్రాథమిక విద్య బలోపేతంకై సమగ్ర చర్యలు చేపట్టాలి టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 30
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అత్యవసరంగా వ్యవస్థాపక, విద్యా పరమైన సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.స్థానిక వేములవాడ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు లేమి కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గుదలతో పాటు, ప్రాథమిక స్థాయిలో విద్య నాణ్యతను ప్రభావితం చేస్తున్నాయని టి ఆర్ టి ఎఫ్ భావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను అధిగమించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కోతరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదులు, తాగునీరు, శౌచాలయాలు, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత నిబంధన మినహాయింపుకై సంఘ పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తదనుగుణంగా చర్యలు చేపట్టి, టెట్ మినహాయింపునకు పార్లమెంట్లో చట్టం చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు పోస్ట్ మంజూరుకు ప్రభుత్వ హామీని నెరవేర్చాలని, పదోన్నతుల క్యాలెండర్ ప్రకటించాలని, 317 ఉత్తర్వులు మేరకు నష్టపోయిన ఉపాధ్యాయులకు తాత్కాలిక డిప్యూటేషన్ అందించడానికి ఇచ్చిన 190 ఉత్తర్వుల మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ మాసంతంకల్లా రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యం ప్రకటించి, కొత్త పిఆర్సి అమలుకు చర్యలు చేపడుతుందని నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మానేటి ప్రతాప్ రెడ్డి, చీఫ్ ప్యాటర్న్ లక్కిరెడ్డి సంజీవ రెడ్డి, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్




రావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి మల్లయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు, గజభీంకార్ గోవర్ధన్, రవికుమార్, సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, నాయకులు బేతి సాయి కృష్ణ తుంగూరి సురేష్, తరాల పరమేశ్, అశోక్ రావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.మారెడ్డి అంజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్.

# కలిసొచ్చే పార్టీలతో కలసి స్థానిక సంస్థల ఎన్నికలలో.తెలుగుదేశం పార్టీ పోటీ.

మేకార్తి దినపత్రిక నవంబర్30



తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో దమ్మపేట మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి వలీపాషా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది,టిడిపి నాయకులు మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికి ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏర్పాటుకు మన సహకారంతొ జరిగిందని తెలిసిన విషయమే జిల్లా టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశంతో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని గ్రామ మండల నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో గ్రామ నేతలు ఎవరికి వారు సమన్వయం కుదిరించుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడాలని దమ్మపేట టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా.పార్టీ కార్యదర్శి పల్లెల గాంధీ,సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# మెడిసిన్ సీట్ సాధించిన జె.హారికను సన్మానించి,

**– ప్రోత్సాహకం అందించిన ఆధ్య కంటి హాస్పిటల్ డైరెక్టర్ డా.మాధవి. డా.బాలకిషన్.**

మేకార్తి దినపత్రిక నవంబర్ 30
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ కళాశాలలో చదివి మెడిసిన్ సీట్ సాధించిన కొండపాక గ్రామానికి చెందిన జె.హారిక ను ఉపాధ్యాయుల సమక్షంలో సన్మానించి, ప్రోత్సాహకంగా చెక్కును అందించారు. డా. బాలకిషన్ మాట్లాడుతూ పది తరాల పేదరికనైనా ఒకే తరంలో మార్చగల శక్తి విద్యకు మాత్రమే వుంది అని చెబుతూ ఉన్నతంగా ఎదిగేందుకు విద్యార్థినికి తగు సలహాలు ,సూచనలు అందించారు. ఇట్టి కార్యక్రమ%శీ%లో గత ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ మాట్లాడుతూ 2017లో మా పాఠశాలకు వచ్చిన సందర్భంగా డాక్టర్ బాలకిషన్ ప్రేరణ, ప్రోత్సాహక కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి ఎవరినైనా మెడిసిన్ సీట్ సాధిస్తే వారికి ప్రోత్సాహకంగా 10,000/- రూ.లు ఇస్తానని తెలిపారు. ఆ మాట గుర్తుంచుకొని నేడు విద్యార్థినికి ఆర్థిక ప్రోత్సాహకం అందచేయడం మాకు చాలా సంతోషం అని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినికి కోర్స్ పూర్తి చేయుటకు సహకరిస్తామని,ఆర్థికంగా ప్రోత్సాహం అందిస్తామని తెలుపుతూ ఉన్నతంగా చదివి వైద్య విద్యలో సూపర్ స్పెషలిటీ పూర్తి చేయాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విట్టల్ నాయక్, ఉపాధ్యాయులు, రామస్వామి నిర్మల,హారతి,జలజ, కనకయ్య,రామచంద్రం, శ్రీనివాస్,సురేష్ మరియు ఆధ్య కంటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల టిటిడి కళ్యాణ మండపానికి నిధులు మంజూరు కావాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింగల్ కు వినతి పత్రం : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**– టీటీడీ ఈవో సానుకూలం**

మేకార్తి దినపత్రిక నవంబర్30



కోరుట్ల టిటిడి కళ్యాణ మండపానికి నిధులు మంజూరు ఇవ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింగల్ ను కలసి వినతి పత్రం అందించిన జగిత్యాల జిల్లా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింగల్ సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు కొనసాగిన సమయములో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టారని కృష్ణారావు పేర్కొన్నారు తదానంతరం అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం మిగిలిన పనులు పూర్తి కాలేదని ఫలితంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి కావలసిన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సిఫార్స్ చేసిన పత్రాలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ ను కలసి అందజేసినట్లు తెలిపారు దీంతో టీటీడీ ఈవో కు నేరుగా కలిసి వినతి పత్రం అందజేయగానే సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు వివరించారు

# కొండగట్టు వద్ద గత రాత్రి భారీ అగ్నిప్రమాదం





**– 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధం**
**– సమ్మక్క జాతర కోసం నిల్వ ఉంచిన సరుకు బూడిద**
**– కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగిందని అంచనా**
**– విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమిక నిర్ధారణ**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 30
జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో దాదాపు 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వ్యాపారులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గత రాత్రి 11 గంటల సమయంలో కొండగట్టు ఘాట్ రోడ్డులోని అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న బొమ్మల దుకాణాల్లో మంటలు చెలరేగాయి. సమీపంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు భారీ ఎత్తున బొమ్మలను కొనుగోలు చేసి దుకాణాల్లో నిల్వ ఉంచారు. ఒక్కో దుకాణంలో రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన సామగ్రి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేసరికి

# పద్మశాలి కార్యవర్గానికి సన్మానం.

మేకార్తి దినపత్రిక నవంబర్ 30
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాల పట్టణ పద్మశాలి ఎన్నికల్లో అధ్యక్షులుగా గెలుపొందిన కొక్కుల సురేందర్ ను, కార్యదర్శిగా ఎన్నికైన పాము బాలనర్సు, కోశాధికారిగా ఎన్నికైన మలిపెద్ది వెంకటేశ్వర్లును ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేర్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభకి హాజరైన అయ్యప్ప గురు స్వాములు కొమురవెల్లి దేవస్థాన ధర్మకర్త ఎలుగల మల్లేశం, సింగదేవర ధర్మరాజు, ఇరుమల్ల సమ్మిరెడ్డి, అంబాల శ్రీనివాస్ గౌడ్, గణేష్ తివారి లు కార్యవర్గాన్ని సన్మానించి అభినందనలు తెలియజేసారు.

# కాకతీయ టెక్స్టైల్ భూ నిర్వాసితుల సమస్యలపై కిషన్ రెడ్డికి వినతిపత్రం

**– బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు**

మేకార్తి దినపత్రిక నవంబర్30




కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్కి భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని, వారి కోరికలు నెరవేర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర నాయకుడు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు శనివారం వినతిపత్రం అందజేశారు. భూ నిర్వాసితుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్లో ఉండటం బాధాకరమని, ప్రభుత్వం ముందుకు వచ్చి భూ కోల్పోయిన వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. భూ నిర్వాసితుల కోరికలను అమలు చేయడానికి కేంద్రం వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని డా. ప్రసాద్ రావు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు బూర్గుల యుగేందర్, హంగీరిగే నర్సింగరావు, పాకిడే నరసింగరావు, రైతు నాయకులు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, జక్క చేరాలు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

**– కేసీఆర్ ఆమరణ దీక్షకు 16 ఏళ్లు**
**– చల్లా ధర్మారెడ్డి నివాళి**

మేకార్తి దినపత్రిక నవంబర్30



హన్మకొండ కాలేజీ సెంటర్లో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించగా, అనంతరం స్థూపానికి పూలమాలలు అర్పించారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కాళోజీ నారాయణరావు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చల్లా ధర్మారెడ్డి“దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు. కెసిఆర్ సచ్చుడో%ొ% తెలంగాణ వచ్చుడో అంటూ 16 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఆమరణ దీక్షే రాష్ట్ర సాధనకు బాటలేసింది. ఆ దీక్షతో ఉద్యమానికి నూతన జోష్ వచ్చింది” అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# శ్రీవాణి వివాహానికి 'అయిత రాము' చేయూత

మేకార్తి దినపత్రిక నవంబర్30
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



పెద్దరాజుపపేట గ్రామానికి చెందిన పాపి లక్ష్మి - యాదయ్య కుమార్తె శ్రీవాణి వివాహం డిసెంబర్03 న జరగనున్న సందర్భంగా, ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ చేర్యాల పట్టణానికి చెందిన దాత అయిత రాము 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆపదలో ఆదుకున్న రాము కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అచీవర్స్ స్కూల్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**మేకార్తి దినపత్రిక నవంబర్30**



అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ, అచీవర్స్ హైస్కూల్, వాసుదేవ హాస్పిటల్, సిద్ధి ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం శనివారం అచీవర్స్ స్కూల్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, వాసుదేవ హాస్పిటల్ అధినేత డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ%ఠ%ప్రస్తుతం విద్యార్థుల్లో కంటి సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా విటమిన్-ఏ లోపం, పోషకాహారం లేకపోవడం ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఆకుకూరలు, పౌష్టికాహారం నిరంతరం తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల దృష్టిని గమనించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. బ్లాక్‌బోర్డ్ చూడకుండా పక్క విద్యార్థి పుస్తకం చూసి నోట్స్ రాస్తే, వెంటనే తల్లిదండ్రులకు తెలియజేస్తూ పరీక్ష చేయించాలన్నారు. మొబైల్ ఫోన్ల అధిక వినియోగం విద్యార్థుల్లో కంటిజబ్బులు మరింత పెంచుతోందని హెచ్చరించారు. శిబిరం రెండు రోజులపాటు కొనసాగుతుందని, అచీవర్స్ స్కూల్‌లోని సుమారు వెయ్యి మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డా. ఎలగందుల శ్రీనివాస్, జిల్లా గవర్నర్, స్కూల్ ప్రిన్సిపాల్ చెరిమల వెంకటేశ్వర్లు, ఆప్తాల్మాలజిస్ట్ డా. వై. జ్యోతి (సిద్ధి ఐ కేర్), అలయన్స్ క్లబ్ లీడర్స్ ఇంజి. కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, సుధాకర్, పండుగ నాగరాజు, అడ్వ. సుద్ధపల్లి ప్రసాద్, నాజియా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా కబడ్డీ పోటీల లీగ్ కమ్ నాకౌట్ రెండవ రోజు

**మేకార్తి దినపత్రిక నవంబర్30**

సింగరేణి : సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు తేదీ. 28 నవంబర్ నుండి ప్రారంభమయ్యాయి. నవంబర్29 రెండవ రోజు కూడా కబడ్డీ పోటీలు కూడా అత్యాధునిక వసతులతో సింథటిక్ కోర్ట్ లపై లైవ్ టెలికాస్ట్ స్క్రీన్ బోర్డ్ లను అమర్చి నిర్వహించడం జరిగింది ఈరోజు మ్యాచులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఠ% సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ నిన్న ప్రారంభమైన మ్యాచ్ లని కొనసాగిస్తూ, మ్యాచ్లను తిలకించడం జరిగింది. కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించుటకు అవకాశం ఇచ్చిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి



ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ క్రీడాకారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడాలో పాల్గొనాలని అన్నారు. రెండవ రోజు మ్యాచ్ వివరాలు మొదటి మ్యాచ్ డబల్యూ.సి.ఎల్ (35) వీఎస్ బి.సి.సి.ఎల్ (13) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబల్యూ.సి.ఎల్ (35) పాయింట్స్ తో గెలుపొందింది. రెండవ మ్యాచ్ ఎం.సి.ఎల్ (22) విఎస్ ఈ.సి.ఎల్ (49) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఈ.సి.ఎల్ (49) పాయింట్స్ తో గెలుపొందింది. మూడవ మ్యాచ్ ఎన్.సి.ఎల్ (33) వీఎస్ ఎస్.ఈ.సి.ఎల్ (44) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.ఈ.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ సి.సి.ఎల్ (22) విఎస్ బి.సి.సి.ఎల్ (44) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో బి.సి.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది. ఐదవ మ్యాచ్ డబల్యూ.సి.ఎల్ (54) వీఎస్ ఎస్.సి.సి.ఎల్ - సింగరేణి (24) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబల్యూ.సి.ఎల్(54) పాయింట్స్ తో గెలుపొందింది. ఆరవ మ్యాచ్ ఎన్.సి.ఎల్ (42) వీఎస్ ఎం.సి.ఎల్ (23) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎన్.సి.ఎల్ (42) పాయింట్స్ తో గెలుపొందింది. 30 ఆదివారం ఉదయం మొదటి సెమీఫైనల్ డబ్ల్యుసిఎల్ వీఎస్ ఎన్.సి.ఎల్ రెండవ సెమీఫైనల్ ఎస్.ఈ.సి.ఎల్ వీఎస్ ఎస్. సి.సి.ఎల్ కు జరుగునని, ఈ మ్యాచ్లలో గెలుపొందిన కబడ్డీ టీంలకు మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ జరుగుతాయని అనంతరం పోటీలలో గెలిచిన టీం వారికి బహుమతులను సంస్థ ఉన్నతాధికారులతో బహుకరించడం జరుగునని కావున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, అధికారులు యూనియన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిఎం పత్రికా ప్రకటనలు భాగంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఠ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్%ఠ%పిసి, ఈ%ఠ%ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలో విద్యార్థి నాయకుడు శ్రీనాథ్

**- యువత రాజకీయాల్లో రాణించి మార్చే సమయం**

**మేకార్తి దినపత్రిక నవంబర్30**



చింతలపల్లి గ్రామం, నవంబర్ ౧ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కుమ్మరి శ్రీనాథ్ ఈ రోజు తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించామని, పేద విద్యార్థులకు సహాయం, నిరుద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం తన సేవలో ప్రధాన భాగమని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల వంటి అంశాల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న రాజకీయ వ్యవస్థను మార్చాలంటే యువత ముందుకు రావాలని, రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదిస్తే కుల మత వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సమిష్టి కృషితో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుందాం

**- ప్రతీస్తానం నుంచి నామినేషన్లు దాఖలు చేయండి**
**- ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి**
**- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి**
**- సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- నాలుగు మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో దిశా, నిర్ధేశం చేసిన కూనంనేని**

**మేకార్తి దినపత్రిక నవంబర్30**

కొత్తగూడెం : నియోజకవర్గంలో రెండో, మూడోదఫా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశానికి అయన ముఖ్య



అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా, నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతోపాటు మరిన్ని స్థానాలు గెలుసుకునేందుకు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకావాలన్నారు. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి అని ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమపథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని కూనంనేని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్30**



బీసీలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. శనివారం సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి, ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన ధర్మారెడ్డి, "కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా 420 హామీలుగా మారాయి. దొంగ హామీలతో ప్రజలను దారితప్పించిన కాంగ్రెస్ పాలనలో బీసీలకు న్యాయం జరగలేదు" అని తీవ్ర విమర్శలు చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కేవలం 17% మాత్రమే ఇచ్చిందని కాంగ్రెస్ నాయకత్వంపై మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సమాజం ఐక్యంగా నిలబడి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ బోగస్ హామీలను ప్రజలకు వివరించి, మోసపూరిత రాజకీయాలను ఎండగట్టాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో గుగులోతు సమ్ములు, సరోజనలతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు జడ్జి, నిజామాబాద్ ఇంచార్జ్ జడ్జి టి. మాధవి దేవి ఘనంగా శాలువాతో సన్మానం చేసిన ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదు

**మేకార్తి దినపత్రిక నవంబర్30**




తెలంగాణ హైకోర్టు జడ్జి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ జడ్జి టీ.మాధవి దేవి నిజామాబాద్ కోర్టును సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆర్మూర్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని ఇవ్వడమైనది. ఈ సందర్భంగా ఆర్మూర్ కోర్టులో ఉన్నటువంటి సమస్యలైన మొదటి సమస్య అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టును ఆర్మూర్ లో ఏర్పాటు చేయాలని, రెండవ సమస్య ఆర్మూర్ కోర్టులో మూడు కోర్టులు నిర్వహించడం జరుగుతా ఉందని కానీ ఆర్మూర్ కోర్టు రెండు కోర్టులకు సంబంధించిన భవనం మాత్రమే ఉండడం వలన న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఆర్మూర్ కోర్టు పైన రెండవ అంతస్తు కోర్టు భవనాన్ని నిర్మించాలని, అదేవిధంగా మూడవ సమస్య శిథిలావస్థలో ఉన్న పాత కోర్టును వెంటనే తీసివేసి ప్రమాదం జరగకుండా చూడాలని ఈ సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్దుల గంగారాం, సంయుక్త కార్యదర్శి కుందారం శ్రావణ్, పొద్దేటి శంకర్, కొండి పవన్, ఎర్గట్ల గణేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా..

**- యువ నాయకులకు అవకాశం ఇవ్వండి.**
**- దమ్మన్నపేట సర్పంచ్ గా గెలిపించండి.. మురళి గౌడ్..**

**మేకార్తి దినపత్రిక నవంబర్30**



రాజన్న జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు అవకాశం ఇవ్వండి అని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా, స్థానికున్ని మీలో కలిసి ఉంటా పాలకులు మీరే నేను మీ సేవకుని మాత్రమే నాకు ఓటు వేసి నన్ను గెలిపించండి దమ్మన్నపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచుతానని, అన్నివేళలా అందుబాటులో ఉండి, ప్రజలకు సేవ చేస్తానని కేవలం ఎన్నికల కొరకు కాదని గ్రామం మీద ప్రేమతో గ్రామ అభివృద్ధి చేసి చూపెడతానని నేను పుట్టిన గ్రామం రుణం తీర్చుకుంటానని గ్రామ ప్రజలు ఆలోచన చేసి దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గా ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించండి అంటూ ఆకుల మురళి గౌడ్ కోరారు..

# నామినేషన్ల స్వీకరణ..

**మేకార్తి దినపత్రిక నవంబర్30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గ్రామపంచాయతీ ఎన్నికల భాగంగా డిసెంబర్ 3 నుండి 9 వరకు మూడో విడత నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, స్వీకరిస్తామని, ఇందులో భాగంగా ఎలాంటి బహిరంగ సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు ఉండకూడదని, గంభీరావుపేట, సముద్ర లింగాపూర్, నర్మల, కోలమద్ది, కొత్తపల్లి, లింగన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాలలో నామినేషన్ల ప్రక్రియ జరుగుతుంది ని అధికారులు తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్


**మేకార్తి దినపత్రిక నవంబర్30**



జగిత్యాల పట్టణ కేంద్రంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం

**మేకార్తి దినపత్రిక నవంబర్30**



వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన కొత్తగూడ ముద్దుబిడ్డ అయూబ్ మహమ్మద్ తొలిసారి స్వగ్రామమైన కొత్తగూడకు వచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి, రాజం సారంగం, గుమ్మడి సమ్మయ్య, వజ్జ వెంకటలక్ష్మి సురేందర్, రమేష్, రంజిత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక ప్రకటనలు

**- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు మరో 30 కోట్లు..**
**- భూమిపూజ చేయాలని మోడీకి ఆహ్వానం**

మేకార్తి దినపత్రిక నవంబర్30
వరంగల్ నగరం, పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను సమీక్షించేందుకు శుక్రవారం వరంగల్‌కు వచ్చిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక ప్రకటనలు చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ మొదటిగా పూర్తి,
దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో వరంగల్ స్టేషన్ మొదటిదిగా పూర్తయిందని మంత్రి తెలిపారు. అమృత్, హృదయ్, హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను కేంద్ర-రాష్ట్ర అధికారులతో కలిసి సమీక్షించినట్టు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో భారీ ఉపాధి,దేశంలోని 7 మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (వరంగల్-ఖమ్మం సరిహద్దు) భూసేకరణ దాదాపు పూర్తయిందని, ఇప్పటికే రూ.30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చామని, త్వరలోనే మరో రూ.30 కోట్లు కేటాయిస్తామని మంత్రి ప్రకటించారు. మొత్తం రూ.200 కోట్లతో కేంద్రం నిర్మిస్తున్న ఈ పార్క్ ద్వారా రూ.1,700 కోట్ల ప్రైవేట్ పెట్టుబడులు, 12,500 ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ప్రముఖ కొరియా కంపెనీ 'ఎవర్ టాప్ టెక్స్' ఒక్కటే రూ.1,100 కోట్లతో 11 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించి భూమిపూజ చేయించే యోచనలో



ఉన్నట్టు వెల్లడించారు. మామునూరు ఎయిర్‌పోర్టు సహకరిస్తే త్వరలో ప్రారంభం, మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని క్లియరెన్స్‌లు వచ్చాయని, 696 ఎకరాల్లో 280 ఎకరాలు ఇప్పుడు సేకరిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. 2021లో జ్యోతిరాదిత్య సింధియా, 2022-23లో తానే మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖలు రాసినా స్పందన లేకపోయిందని, ఇప్పుడు రాష్ట్రం ముందుకు వస్తే త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.

**మిగతా ముఖ్యాంశాలు**
- కాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయి.
- వేయిస్తంభాల ఆలయ మంటపం పూర్తి పునర్నిర్మాణం.
- వరంగల్ కోట అన్యాక్రాంతం సీఎం, సీఎస్‌కు లేఖ రాస్తానని హామీ. - రామప్ప ఆలయానికి రూ.146 కోట్లు, అమృత్ పథకం కింద రూ.412 కోట్లు, హృదయ్ పథకంలో ఘన్‌పూర్, పద్మాక్షి ఆలయాలు, కాజీపేట దర్గా అభివృద్ధికి నిధులు.
- పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది లేకుండా 123 కేంద్రాలు, 12 శాతం వరకు తేమ అనుమతి. - వరంగల్ రింగ్‌రోడ్డు 50 శాతం పూర్తి, మిగతాది త్వరగా పూర్తి చేయాలని ఆదేశం. - తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మంత్రి హామీ.వరంగల్ అభివృద్ధికి కేంద్రం చేస్తున్న కృషిని మంత్రి కిషన్‌రెడ్డి సమగ్రంగా వివరించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం సత్వర సహకారం అందిస్తే పలు ప్రాజెక్టులు మరింత వేగంగా పూర్తవుతాయని సూచించారు.

# ఏఐసిసి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**- ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్**

మేకార్తి దినపత్రిక నవంబర్30
టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాసి బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించడంతో టీజీఎం చర్చ నందు ఏఐసిసి రాష్ట్ర



అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, మండల అధ్యక్షులు ఎబినేజర్, దయాకర్, జాన్ పరంజ్యోతి, కొత్తపల్లి మెషేక్, నతానియేలు, ఓనేసిం, నాగేశ్వరావు, రాజశేఖర్, తిమోతి పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**- సమాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి**
**- స్థానిక సమస్యల పరిష్కారం దిశగా విద్యార్థుల ఆలోచనలు సాగాలి**
**- మానవ జీవితాన్ని ప్రకృతితో అనుసంధానించడమే సైన్స్ ఉద్దేశం**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**- ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26**

మేకార్తి దినపత్రిక నవంబర్30
విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు.విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు.వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.ప్రకృతితో



మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్ధకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
24

# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుడు అయిన రవీందర్ రెడ్డి పాడేమోసిన రసమయ బాలకిషన్

మేకార్తి దినపత్రిక నవంబర్30



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తెనుగువానిపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, చిన్నకోడూర్ మండలం గంగాపూర్ గ్రామ శివారులో రోడ్డుపై ఆరబోసిన వడ్ల కుప్పపైకి ద్విచక్ర వాహనం ఎక్కి కింద పడి మృతి చెందగా ఈ రోజు మానకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్, రవిందర్ పాడె మోసి శవయాత్రలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ శ్రీ సిద్ధం వేణు, ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లె నరసింహారెడ్డి, మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

# ఉల్లాసంగా జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

మేకార్తి దినపత్రిక నవంబర్30
కొత్తగూడెం : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా జెండా ఊపి, బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. దివ్యాంగులు అందరితో సమానంగా



అన్ని క్రీడలలో రాణించాలని, జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో రాణించాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వము జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని, దివ్యాంగులు ప్రతిరోజూ ఆటలు ఆడడం ద్వారా వారిలో మానసికొల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం, ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, దివ్యాంగులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు.షాట్ పుట్ లో సందీప్, అనిత, అఖిల్, సాయి కౌశిక్, రవి, జావెలిన్ త్రో లో రవి, సావిత్రి, అఖిల్, మోక్షిత్, రన్నింగ్ లో సందీప్, అనిత, అఖిల్, నాగరాజు, హేమంత్ చౌదరి, క్యారమ్ బోర్డు లో శైలు, సందీప్, ప్రవీణ్, రాజు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ శ్రీ, పి.ఈ.టి.లు నరేష్, మంగీలాల్, మదన్, బావ్ సింగ్, జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులు సతీష్, నయీం, ప్రవీణ్, రాజేందర్, ముజాహిద్దీన్, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు ప్రసాద్, అరుణ, నాగలక్ష్మి, గౌతమి, సుబ్బ లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవం ఎన్నుకోవడం వల్ల గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందవు

## గ్రామపంచాయతీ సర్పంచులు ఏకగ్రీవం ఎన్నుకోవడం చట్ట విరుద్ధం

## బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ అధ్యక్షుడు KV నరసింహ

మేకార్తి దినపత్రిక నవంబర్30
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న 12 వేల గ్రామ పంచాయతీలకు పై చిలుకు స్థానిక ఎలక్షన్లో ఏ గ్రామపంచాయతీ నుండి కూడా ఏకగ్రీవ ఎన్నుకోవడం చట్టా విరుద్ధమని అలాగే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలోని నడవదని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కేవీ నరసింహ అన్నారు ముఖ్యంగా జనరల్ గా వచ్చిన గ్రామపంచాయతీలలో ఎక్కువగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుంది అయితే 10 లక్షలు నుచ్చి కోట్లలో వేలంపాటలలో గ్రామ పంచాయతీని సాధించుకున్న గ్రామ సర్పంచ్ రానున్న రోజులలో గ్రామ



పంచాయతీని అభివృద్ధి చేయడానికి ఏమాత్రం నోచుకోదని ఈ సందర్భంగా తెలియజేశారు ఎందుకంటే 10 నుండి కోట్లల్లో పెట్టి గ్రామాన్ని కొన్నవాడు ఎంతసేపైనా తాను తిరిగి రాబట్టుకోవడానికి చూస్తాడు తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఏమాత్రం ఆలోచన చేయరు కనుక ప్రతి ఒక్కరు కూడా గ్రామంలో ఉండే యువత యువకులు గ్రామ పెద్దలు కూడా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి ఏకగ్రీవంగా అడ్డుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు అయితే 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ఓటరు కూడా తను నామినేషన్ వేసి యువత రాజకీయంలోకి రావాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్క చదువుకున్న యువత కూడా ఎలక్షన్లలో అభ్యర్థిగా పోటీలో నిలబడి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే వ్యక్తి ఓటర్లను మెప్పించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే యువత మాత్రమే ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఓటును అమ్ముకోవద్దు నిజాయితీగల పౌరులు నిలబడి గెలవాలని అలా గెలిచినవారు నీతి నిజాయితీతో గ్రామ అభివృద్ధి పథంలో నడిపించడానికి యువత మాత్రమే చేయగలుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# BRS పార్టీలో చేరిన కాంగ్రెస్

మేకార్తి దినపత్రిక నవంబర్30
అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ శ్రీమతి పొడిచెట్టి లలిత వెంకన్న



రాజు రణధీర్ %దీ=ా% పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం చేరుతున్నామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిన కేసీఆర్ గొప్ప నాయకులని కేసీఆర్ నాయకత్వంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఏ ఎన్నిక వచ్చిన %దీ=ా% పార్టీ గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు మండల పార్టీ అధ్యక్షులు పెసర సాంబరాజు మాజీ జెడ్పిటిసి బీ లు నాయక్ మాజీ జెడ్పిటిసి భూక్య మంగా శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అక్కన్నపేట మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పని కూలీల ఆవేదన

**- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్ అమ్రాబాద్ మండలం**



మేకార్తి దినపత్రిక నవంబర్30
వ్యవసాయ పంట పొలంలో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడడం జరిగింది. వ్యవసాయ పంట పొలంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారితో సమావేశమై వ్యవసాయ కూలీలపై ఉపాధి హామీ కూలీలపై చర్చించడం జరిగింది. వారు ఉపాధి హామీ పనిలో ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పారు, ఒక కుటుంబంలో నలుగురు పని చేసే వ్యక్తులు ఉన్న ఒకే జాబు కార్డు కలిగి ఉన్నాము, అలాగే మాకు పని దినాలు సరిపోవటం లేదు, ఒకరోజు ఎంత వేతనం ఇస్తున్నారో మాకు తెలియటం లేదు, అలాగే పని చేసిన కొంతమంది కూలీలకు డబ్బులు రాలేదని వారు అన్నారు, ఇలా వారి సమస్యలు విన్న తర్వాత నేను వారితో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఉపాధి హామీ పని ద్వారా కూలీలకు చెందిన డిమాండ్స్ ను వివరించాను. పని దినాలు 100 నుంచి 200 రోజులు పెంచాలి, స్త్రీలకు పురుషులకు సమాన వేతనం ఇవ్వాలి, ప్రతి ఒక్కరికి రోజువారి వేతనం 920 రూపాయలు ఇవ్వాలి, ఒక కుటుంబంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డును కల్పించాలి, ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఆ కూలీని ప్రభుత్వం తరపున తక్షణమే సాయం అందించాలి, అని చెప్పడం జరిగింది. అలాగే వారికి ఫైవ్ డిమాండ్స్ గురించి వివరించడం జరిగింది . ఈ విధంగా వ్యవసాయ కూలీలకు గాని ఉపాధి హామీ కూలీలకు గాని రైతులకు గాని వివిధ రంగాలలో పనిచేసే కార్మికులకు వీరందరికీ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ వెన్నంటి ఉండి మీ యొక్క సమస్యలను పరిష్కరిస్తామని వారికి %ు౦౦ఖ% తరపున హామీ ఇవ్వడం జరిగింది.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట ఆపద్బాండవం

**- ఆర్థిక సంక్షోభంలో కూడా ఏడాదిన్నర కాలంలోనే 3.5 కోట్ల రూపాయల చెక్కులు ఇచ్చాము**

**- నందిగామలో 67 మంది లబ్ధిదారులకు 34.34 లక్షలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



మేకార్తి దినపత్రిక నవంబర్30
నందిగామలో ఆర్థిక సంక్షోభాల మధ్య కూడా పేదల పరిస్థితులపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే సీఎం సహాయ నిధి ద్వారా మూడున్నర కోట్ల రూపాయల చెక్కులను ప్రజలకు అందజేసింది ఈ క్రమంలో నందిగామ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను 67 మంది లబ్ధిదారులకు గాను 34,34,792 రూపాయలు నేరుగా అందజేశారు కూటమి నేతలతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తంగిరాల సౌమ్య కార్యాలయంలో జరిగింది పేదలు వికలాంగులు వృద్ధులు సామాన్య ప్రజలు తదితరులకు ఈ సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం తన సంక్షోభ నిర్వహణా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఉంది ఆర్థిక కష్టాలు ఉన్నా సీఎం సహాయ నిధి ద్వారా ప్రతి అవసరానికి సహాయం చేస్తాము అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ చెప్పారు నందిగామ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఈ సహాయానికి సంతోషం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి సభ్యులు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు డీసీ చైర్మన్లు స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి ఈ సంఘటన ప్రజల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని మరింత పెంచినట్లుగా కనిపిస్తోంది

# నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సోషల్ వీక్ వేడుకలు

మేకార్తి దినపత్రిక నవంబర్30



నర్సంపేట: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రైమరీ విద్యార్థులకు సోషల్ వీక్ వేడుకలు ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ కే అమర్నాథ్ మాట్లాడుతూ వారం రోజులు జరిగిన ఈ కార్యక్రమంలో మొదటిరోజు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు ,వివిధ పండుగల యొక్క గొప్పతనాన్ని గూర్చి పిల్లలకు తెలియజేశారు. రెండవ రోజు అంతరిక్షం, అంతరిక్షంలో దాగి ఉన్నటువంటి రహస్యాలను గురించి వివరించడం జరిగింది. మూడవరోజు భారత రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని పిల్లలకు వివరించడం జరిగింది నాలుగవ రోజు ప్రపంచ జాతీయ జెండాల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఐదవ రోజు ఇంట్లో ఉన్న వృద్ధులు తాతయ్య నానమ్మలు పాఠశాలకు ఆహ్వానించి వారితో వివిధ రకాల ఆటలు ఆడించి పాటలు పాడించి పాటలకు వారి యొక్క మనవళ్ళు మనవరాలు కలిసి కాసేపు సరదాగా నృత్య ప్రదర్శన కూడా చేయడం జరిగింది. చివరగా వాళ్ల అనుభవాలను వాళ్ళ మనవళ్లు మనవరాలు తో పంచుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అమర్ నాథ్ మాట్లాడుతూ పిల్లలు ప్రపంచ స్థాయిలో జరిగేటువంటి అన్ని విషయాలలో రాణించాలని ఉద్దేశంతో ఈనాటి బాలలే రేపటి పౌరులు కాబట్టి సమాజంలో ఎలా మసులుకోవాలో సమాజం పట్ల వారికున్న బాధ్యతను గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ విద్యా శ్రీధర్,డీజీఎం చేతన్ ఏజీఎం పద్మాకర్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని పాఠశాల డీన్ చిరంజీవి సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ ,ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి,మానస, అఖిల,సుమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఖాదర్ పేటలో సర్పంచ్ ఎన్నికల సన్నహాక సమావేశం

**- కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాభివృద్ధి సాధ్యం**
**- పార్టీ అభ్యర్థినీ గెలిపిస్తాం**
**- జిల్లా నాయకుడు కూస వెంకటరెడ్డి**

మేకార్తి దినపత్రిక నవంబర్30



చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్ అధ్యక్షతన జరిగిన శనివారం గ్రామస్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో కలిసికట్టుగా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేస్తామని అందరూ కలిసి అభిప్రాయం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు కూస వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థినీ ఒక్కతాటిపై పార్టీ శ్రేణులు కలిసికట్టుగా అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కార్యకర్తలు సమన్వయంతో అభ్యర్థిని గెలిపిస్తామన్నారు. ఈ సమావేశంలో కూస రాజయ్య,కూస సుదర్శన్,కూస కుమారస్వామి,ఉప్పుల దేవేందర్,పెండ్లి రాజేందర్, పెంతల రాజు, చాపల మధుకర్, పెండ్లి మల్లయ్య, ఐలయ్య, నిలుగొండ సూరయ్య, కూస సాయిబాబు,అరిగెల రాజేష్,చెవ్వ యాదగిరి,గూడ రవి రమణ రెడ్డి, ప్రవీణ్,చింతం సతీష్,గుంటి కుమారస్వామి,కూస రామ్ కుమార్,రాజు,కేశపాక మల్లయ్య, చెట్టి రవి,కూస కుమారస్వామి, గుంటి రాజేందర్, కొత్తపెల్లి వెంకటేష్, పెండ్లి రాజు, చెంచు నరేష్, శిరిమిల్ల ప్రదీప్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

మేకార్తి దినపత్రిక నవంబర్30
మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కీసరి శివరాం రెడ్డి రెండు రోజులుగా కనిపించకపోవడంతో గ్రామంలో కాస్త భయాందోళన ఏర్పడింది. తక్షణ చర్యలలో భాగంగా మడికొండ పోలీసులు బాలుడిని సురక్షితంగా గుర్తించి, అతని తండ్రి రవీందర్ రెడ్డికి అప్పగించారు. పోలీసులు పేర్కొన్నట్లు, బాలుడు కాలేజీ హాస్టల్లో ఒంటరిగా ఉండటం వల్ల ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడు. మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మాట్లాడుతూ, "విద్యార్థులు తమ చదువుకు ప్రతీ రోజు కృషి చేయాలి. ఏదైనా సమస్య ఎదురైతే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల వద్ద సహాయం కోరాలి. సమస్యల నుంచి తప్పించుకోవడం భవిష్యత్‌లో పెద్ద కష్టాలను తెచ్చే అవకాశం ఉంది. సమస్యలను ఎదుర్కొని, జీవితంలో ముందుకు వెళ్లాలి" అని సూచించారు.



# లక్కవరం లో విజయకేత పుస్తకాల పంపిణీ

**- పాల్గొన్న జడ్పిటిసి కూటమి నాయకులు**

మేకార్తి దినపత్రిక నవంబర్30
జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లో జడ్పీ హైస్కూల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుకు లక్ష్యంగా రూపొందించిన "విజయకేత" పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పోల్నాటి బాబ్జి మండల టిడిపి అధ్యక్షుడు కుక్కల మాధవరావు లక్కవరం గ్రామంలోని కూటమి నాయకులతో కలిసి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తో పాటు ఉపాధ్యాయులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# సరిహద్దు చెక్ పోస్టు తనిఖీ చేసిన ఏసీపీ




మేకార్తి దినపత్రిక నవంబర్30
అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు ను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పరిశీలించారు ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద సరిహద్దు చెక్ పోస్టు ను ఏర్పాటు చేశారు ఈ చెక్ పోస్ట్ ను ఏసీపీ వసుంధర యాదవ్ సీఐ ముత్తి లింగం ఎస్ ఐ వెంకటేష్ లు పరిశీలించి అధికారులకు సిబ్బంది కి తగు సూచనలు తెలియజేసారు చెక్ పోస్టు వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలనీ ఆదేశించారు

# పరకాల ఎస్టీ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ సందర్శన

మేకార్తి దినపత్రిక నవంబర్30
ఈరోజు పరకాల పట్టణంలోని ఎస్టీ హాస్టల్‌ను పరకాల ఎస్.ఎఫ్.ఐ. పట్టణ కమిటీ నేతలు సందర్శించారు. హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ విద్యార్థులతో మాట్లాడి హాస్టల్‌లోని సమస్యలను తెలుసుకున్నారు. చలి తీవ్రంగా ఉండటంతో, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సందర్శన సందర్భంగా విద్యార్థులతో ఆటలు ఆడి, భోజనం కూడా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కమిటీ సభ్యుడు సాల్మన్ రాజ్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.



# రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్

**మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానం చేసిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్**

మేకార్తి దినపత్రిక నవంబర్30



ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రం వచ్చిన తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ ఓకే ఇచ్చి సన్మానం చేయడం జరిగింది గంధాలయాలు విజ్ఞాన కేంద్రాలని వారన్నారు పాఠకులు విద్యార్థులు కూడా గ్రంధాలయాలకు వెళ్లి పుస్తక పఠన పేపర్లు మేధాశక్తి పొందాలని చదవాలని ఆయన పిలుపునిచ్చారు వారిని కలిసి వారిలో లింకన్ దినేష్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిబాపూలే వర్ధంతి నీ పురస్కరించుకొని హెడ్మాస్టర్ రామకృష్ణ తో రావి మొక్క నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య

మేకార్తి దినపత్రిక నవంబర్30
నెక్కొండ: బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సమక్షంలో వారిచే వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్కను పాఠశాలలో నాటించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామకృష్ణ మొక్కల సంరక్షణ కొరకు ఒక యజ్ఞంలా చేస్తున్న సమ్మయ్య కృషిని అభినందించి భవిష్యత్తులో వారు మరిన్ని అవార్డులు పొందాలని కోరుతూ ధన్యవాదాలు తెలిపినారు. వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కను మహావృక్షంగా చూడాలని ఆకాంక్షిస్తూ జ్యోతిబాపూలే ఆ మహానుభావునికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ మరియు ఉపాధ్యాయురాలు రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.



